నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

శుక్రవారం 20 అక్టోబర్ 2023 | FRIDAY, OCTOBER 20, 2023 | KAMAREDDY | పేజీలు : 12 PAGES



మహిళలతో కలిసి బతుకమ్మను పేరుస్తున్న కవిత

బతుకమ్మను తలపై ఎత్తుకొని వేదిక వద్దకు వస్తున్న కవిత

# పూల సింగిడి

మధ్య పేజీల్లో

పూల పండుగతో ఆర్మూర్ పరవశించింది. బతుకమ్మ పాటలతో నవనాథపురం మార్మోగింది. తెలంగాణ సంస్కృతిలో భాగమైన ఈ సంబురాలకు మహిళలు పోటెత్తారు. మన జీవన విధానాన్ని కండ్లకు కట్టేలా పాటలు పాడుతూ, లయబద్ధంగా పాదాలు కదిపారు. భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, రజిత దంపతులు, మహిళా ప్రజాప్రతినిధులతో కలిసి ఉదయం నుంచి బతుకమ్మలు పేర్చుతూ, పాటలు పాడుతూ ఉత్సాహం నింపారు. అనంతరం జంబి హనుమాన్ వద్ద వేలాదిగా తరలివచ్చిన సుహాసినులతో కలిసి ఆడిపాడారు.

– నందిపేట్, అక్టోబర్ 19

ఆర్మూర్‌లో వైభవంగా బతుకమ్మ వేడుకలు

హాజరైన ఎమ్మెల్సీ కవిత



బతుకమ్మ ఆడుతున్న మహిళలు



**జగన్మోహిని.. 'కరెన్సీ' రూపిణి**

జిల్లాలో దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. గురువారం బాన్సువాడలో అమ్మవారిని రూ.5 లక్షల విలువైన కరెన్సీ నోట్లతో అలంకరించారు. -బాన్సువాడటౌన్

## ఏసీబీ వలలో
# అవినీతి చేప

- కారు అద్దె బిల్లు మంజూరుకు డీఈఐఈ రూ.9 వేలు డిమాండ్
- అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించిన బాధితుడు
- డీపీఆర్వో కార్యాలయంలో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన వైనం..
- కేసు నమోదు.. కరీంనగర్ ఏసీబీ కోర్టులో హాజరుపర్చనున్న అధికారులు

...వివరాలు 3లో

## మేమంతా
# సభాపతి వెంటే..

8

- దేశాయిపేట గ్రామ బోయ సంఘం, ముదిరాజ్, బాన్సువాడ రైస్‌మిల్లర్స్ ఏకగ్రీవ తీర్మానం
- స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డికి తీర్మాన కాపీల అందజేత



స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డికి తీర్మాన కాపీని అందజేస్తున్న ముదిరాజ్ సంఘ సభ్యులు